www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 మే 2023
5
వైఎస్ఆర్





పెద్దదర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఉగ్రం చిత్ర బృందం

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - పెండ్లిమర్రి



మృతిచెందిన అనూష

పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థిని ఆత్మహత్యకు చేసుకుంది. శనివారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పొలతల అనూష (15) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మాచనూరు గ్రామంలో చోటు చేసుకుంది. తల్లిదండ్రుల వివరాల మేరకు.. ఆంజనేయులు, శాంతకు మారి కుమార్తె అనూష పొలతల చౌటపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివింది. పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ కావడంతో ఆదివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో బాత్‌రూమ్‌లో చున్నీతో ఉరేసుకుంది. బాత్‌రూమ్‌కు వెళ్లిన కుమార్తె ఎంతకూ బయటకు రాకపోవడంతో స్థానికుల సాయంతో తల్లిదండ్రులుతలుపులు పగలుగొట్టారు. నిర్జీవంగా ఉన్న కుమార్తెను చూసి బోరున విలపించారు. తహశీల్దార్ ఉదయభాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి విచారించారు. తండ్రి గొర్రెల కాపరి, తల్లి ఆశా వర్కర్. వారి పెద్ద కుమార్తెకు వివాహమైంది.

11న గజేంద్రనాథ్‌రెడ్డి పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని బద్వేలుకు చెందిన కథా రచయిత యెలిచెర్ల గజేంద్రనాథ్‌రెడ్డి వెలువరించిన 'నా సీమ యాసే నా శ్వాస' కథా సంపుటి పరిచయ సభను ఈ నెల 11న సాయంత్రం 5.30 గంటలకు సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నారు. హైదరాబాదుకు చెందిన లలిత కళాభిరామ పింఛమ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కళారత్న, ప్రముఖ శిల్పకారుడు గొల్లపల్లె జయన్న, స్థానిక రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.మానస చిన్నపరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డాక్టర్ యెలిచెర్ల శివానందలహరిరెడ్డి, వైవియూ లలితకళల విభాగం చిత్రలేఖన శాఖ అధ్యక్షులు డాక్టర్ కోట మృత్యుంజయరావు, నవలా రచయిత, సినీ నిర్మాత దర్శకుడు వివేక్ లంకమల విశిష్ట అతిథులుగా హాజరు కానున్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, మరాఠారత్న జాతీయ అవార్డు గ్రహీత ఎం.కె. బిఎన్ఆర్ సాగర్ గౌరవ అతిథులుగా హాజరవుతారు. ఈ సందర్భంగా పుస్తక పరిచయం నిర్వహిస్తారు. అనంతరం పలురంగాల్లో విశేష సేవలందిస్తున్న ఇరువురికి లలిత కళాభిరామ పింఛమ్ అవార్డులను ప్రదానం చేయనున్నారు.



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న కమిటీ నాయకులు

ఉచిత వడుగులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బీడీ కాలనీలో ఉన్న మక్కా మస్జీద్‌లో లజనతుల్ ఉలమా కమిటీ కోశాధికారి మౌలానా నూరుల్లా ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సెక్రటరీ హజ్రత్ మౌలానా షేక్ మొహమ్మద్ అలీ రషది మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా వడుగులు నిర్వహించామన్నారు. వీరికి గోధమ పిండి, బ్రెడ్లు, పాలు, జ్యూస్ ప్యాకెట్లు, విసనకర్ర, మందులు పంపిణీ చేశామన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏజాజ్ అహ్మద్, డాక్టర్ ఫయాజ్ కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మస్జీద్ ముతవల్లి సయ్యద్ అన్వర్ బాషా, జన వికాస్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎం.డి తాహిర్, ప్రముఖులు హఫీజ్ అస్గర్ అలీ, రంతు బాషా పాల్గొన్నారు.

పొలతల, నిత్యపూజ కోనకు బస్సు సౌకర్యం

కడప అర్బన్ : ప్రతి సోమవారం జమ్మలమడుగు నుంచి కొలతల, ప్రొద్దుటూరు నుంచి నిత్యపూజ కోనకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆర్‌టిసి ఆర్ఎం గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పొలతల వెళ్లేందుకు జమ్మలమడుగులో ఉదయం 6 గంటలకు బస్సు బయలుదేరి ప్రొద్దుటూరు 7 గంటలకు, కడప 8:30 గంటలకు, పొలతల 10 గంటలకు చేరుకుంటుందన్నారు. పొలతల నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరి కడప, ప్రొద్దుటూరు మీదుగా జమ్మలమడుగుకు సాయంత్రం 7 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

సమ్మర్ క్యాంపు పోస్టర్లు ఆవిష్కరణ

పోరుమామిళ్ల : ఈనెల 8వ తేదీ నుండి పోరుమామిళ్ల గ్రంధాలయంలో ప్రారంభం కానున్న సమ్మర్ క్యాంపు పోస్టర్లను గ్రంధాలయ అధికారి పి.ఆఫ్రిది, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపపు జూన్ 11వ తేదీ వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలన్నారు. కార్యక్రమంలొ జన విజ్ఞాన వేదిక నాయకులు ఖాసీమ్‌వలి, యాసిన్, పాఠకులు పాల్గొన్నారు

చేనేత వస్త్రాలయం ప్రారంభం

ప్రజాశక్తి -కడప

కడప నగరంలోని అపూర్వ కళ్యాణ మండపంలో గ్రామీణ వీవర్స్ డెవలప్మెంట్ సొసైటీ శేషుబాబు, రాజు, వెంకటేష్ వారి చేనేత వస్త్రాలయాన్ని మేయర్ సురేష్‌బాబు ఆదివారం నగర మేయర్ సురేష్ బాబు ప్రారంభించారు. జనతా వస్త్రాలు కొనుగోలు చేసి ధరించి చేనేత కార్మికులను ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు యానదయ్యా, పులి సునీల్ కుమార్, కార్పొరేటర్లు రామ లక్ష్మణ రెడ్డి, సూర్య నారాయణ, అజ్మతుల్లా, నాయకులు ఎల్లారెడ్డి, మాధవరెడ్డి, సాంబశివ రెడ్డి, నీలకంఠ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



వస్త్రాలయాన్ని ప్రారంభిస్తున్న సురేష్‌బాబ

అక్రమ లేఅవుట్లపై కొరడా!

- రూ.35 లక్షల జరిమానా వసూలు
- జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్‌ల రిజిస్ట్రేషన్ల జోరు
- అనుడా వైస్ చైర్మన్ వై.ఓబులేసునందన్



ముఖా ముఖి..

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లాలోని అక్రమ భవన నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తాం. కలెక్టర్ సహకారంతో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో అక్రమ లేఅవుట్లను గుర్తించాం. ఈమేరకు రూ.35 లక్షల జరిమా నాల్ని వసూలు చేశాం. ఉమ్మడి కడప జిల్లాలోని నాలుగు వేల పైచి లుకు పం చాయ తీలు, మున్సి పాలిటీలకు సంబంధించిన ప్రణాళికా సంబంధిత అంశాలు, భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్లకు అనుమతులు, మాస్టర్‌ప్లాన్స్, భూవినియోగ మార్పు, జోనల్ డెవలప్ మెంట్ ప్లానింగ్ పరిధిలోని నిర్మాణ పనులను ప్రణాళి కాబద్ధంగా అభి వృద్ధి చేయడంపై దృష్టి సారించామని పేర్కొంటున్న అన్నమయ్య అర్బన్ అథారిటీ కార్పొరేషన్ వైస్‌చైర్మన్ కె.ఓబులేసు నందన్‌తో ప్రజా శక్తి ముఖాముఖి...

'అనుడా' పరిధిని వివరించండి?

ఉమ్మడి కడప జిల్లాలోని 13,062 స్వేర్ కిలోమీటర్ల మేర విస్తరించింది. జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో కడప మిన హా మిగిలిన తొమ్మిది అసెంబ్లీ నియోజ కవర్గాల పరిధిలోని నాలుగు వేలకుపైగా పంచాయతీలు, తొమ్మిది మున్సిపాలిటీల పరిధిలోని భ వన నిర్మాణాల లేఅవుట్లు, ఇతర అభివృద్ధి పనులను అనుడా పరిధి లోకి తేవడం తెలిసిందే.

అనుడా ప్రాధాన్యతను గురించి తెలపండి?

రాష్ట్రంలోని మూడు అథారిటీల్లో అన్నమయ్య అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ ఒకటి. ఇందులో ప్రధానంగా గుంటూరు జిల్లా లోని ఎపిసిఆర్‌డిఎ, వైజాగ్‌లోని విఎం ఆర్‌డి తర్వాత అనుడా మూడోస్థానంలో నిలిచింది. అనుడా జిల్లా భవిష్యత్ ప్రణాళికలను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని చెప్పవచ్చు.

అక్రమ లేఅవుట్ల నివారణ చర్యలను గురించి తెలపండి?

ఉమ్మడి జిల్లాలో సుమారు 500పైగా భవన నిర్మాణ లేఅవు ట్లు ఉన్నాయి. ఇందులో 100 అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు గుర్తించడ మైంది. ఈమేరకు అక్రమ లేఅవుట్ల నిర్వాహకుల నుంచి 30 రోజుల వ్యవధిలో రూ.35 లక్షల మేరకు జరిమానాలు విధించడ మైంది. అక్రమ లేఅవుట్ల నిరోధంలో జరిమానాలను విధించడంతో పాటు పరిస్థితిని బట్టి కోర్టుల్లోనూ పిల్ వేసే అవకాశాలు కూడా ఉంటాయ నే విషయాన్ని అక్రమార్కులు గుర్తుంచుకోవాలి.

అక్రమ లేఅవుట్లపై విమర్శలకు కారణాలేమిటి?

జిల్లాలో ఇష్టారాజ్యంగా లేవుట్లను ఏర్పాటు చేయడమే. ఉమ్మడి జిల్లాలోని పంచాయతీల పరిధిలో ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అన్ని అనుమతులు వచ్చిన తర్వాత లేఅవుట్లను ఏర్పాటు చేయాలి. అటువంటి ప్రక్రియ పద్ధతి ప్రకారం చేయకపోవ డమే విమర్శలకు కారణం.

అక్రమ లేఅవుట్ల ప్రాంతాల గురించి తెలపండి?

ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల డివిజన్‌లో పులివెం దుల, వేంపల్లి, కడప డివిజన్‌లో చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, జమ్మల మడుగు డివిజన్‌లో ప్రొద్దుటూరు, మైలవరం, జమ్మలమడు గు, దువ్వూరు, చాపాడు, బద్వేల్ డివిజన్‌లో పోరుమామిళ్ల, రాజం పేట డివిజన్‌లో రైల్వేకోడూరు, నందలూరు, రాయచోటి డివిజన్‌లో రాయచోటి, సంబేపల్లి ప్రాంతాల్లో చింతకొమ్మదిన్నె ప్రాంతాల్లో అధిక సంఖ్యలో అక్రమ లేఅవుట్లను గుర్తించడమైంది.

జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్ గురించి వివరించండి?

ఉమ్మడి జిల్లాలోని మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచు కుని అందుబాటు ధరల్లో జగనన్న టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేయడ మైంది. ఈమేరకు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జగన న్న టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగ ంగా జిల్లాలోని రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, బద్వేల్ ని యోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన జగనన్నటౌన్‌షిప్ లేఅవు ట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఊపందుకుంది. రాబోయే రోజుల్లో కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గ కేంద్రాల్లో జగనన్న టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్లాట్ల రిజి స్ట్రేషన్ వివరాల కోసం 7382665060 నెంబర్‌ను సంప్రదిం చాల్సి ందిగా కోరుతున్నాం.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి విద్యార్థి రవీంద్రనాథ్ ఠాగూర్‌ను గుర్తించుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు సూచించారు. ఆదివారం అమీర్‌బాబు తన స్వగృహంలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి జనగణమన జాతీయ గీతాన్ని అందించిన మహోన్నత వ్యక్తి ఠాగూర్ అని కొనియాడారు. భారతదేశంలోని నోబుల్ అవార్డును అందుకున్న వ్యక్తి ఠాగూర్ అని గుర్తు చేశారు. టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువత రవీంద్రనాథ్ ఠాగూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి కరిముల్లా, ఇస్మాయిల్ బాషా పాల్గొన్నారు.

కడప : భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప మానవతావాది రవీంద్రుడు అని పెన్షనర్స్ కార్యాలయ కార్యదర్శి రామమూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెన్షనర్ కార్యాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయుడు, నారాయణరెడ్డి,, నాగయ్య, నారాయణ పలువురు పెన్షనర్స్ పాల్గొని జనగణమన గీతాలాపన తో కార్యక్రమాన్ని ముగించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, గ్రంథాలయ సంస్థ అధికారులు

సమ్మర్ క్యాంపుపై చైతన్య ర్యాలీ

ప్రజాశక్తి కడప అర్బన్

జిల్లా గ్రంథాలయ సంస్థల ఆధర్యంలో జిల్లా వ్యాప్తంగా 62 శాఖా గ్రంథాలయాలలో ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలను విజయవంతం చేయాలని నగరంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ మాట్లాడుతూ ర్యాలీ కొండాయపల్లి, నెహ్రూ నగర్ లోని పలు వీధుల మీదుగా సాగిందన్నారు. ఇంటింటికీ వెళ్లి సమ్మర్ క్యాంపు కర పత్రాలు పంపిణీ చేశామన్నారు. పిల్లలను వేసవి శిక్షణా శిబిరాలకు పంపించాలని కోరారు. ర్యాలీ లో జిల్లా ఉప గ్రంథాలయాధికారి ఇ.పవన్ కుమార్, సహాయ గ్రంథాలయాధికారి నాదెండ్ల బాబ్జి, లైబ్రేరియన్స్ సురేష్ ,సుబ్రహ్మణ్యం, జేమ్స్, సిబ్బంది రామ్ ప్రతాప్, సుబ్బమ్మ, హరి, రమణ,విద్యార్థులు పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** సోమవారం నుంచి జూన్ 11వ తేదీ వరకు స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గ్రంథాల అధికారి ఇబ్రహీం తెలిపారు. ఆ మేరకు ఆదివారం తహశీల్దార్ గంగయ్య, ఎంపిడిఓ రవికుమార్‌రెడ్డి గోడపత్రాలను ఆవిష్కరించారు. దాతలు ముందుకొచ్చి సమ్మర్ క్యాంపును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ గంగాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక విద్య నేర్చుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న అహ్మద్‌బాష

విద్యార్థులు ఆధ్యాత్మికంతోపాటు విద్యను నేర్చుకోవాలని వైసిపి నాయకులు ఎస్.బి అహ్మద్‌బాషా పేర్కొన్నారు. నగరంలోని కళాక్షేత్రంలో హజ్రత్ బిలాల్ ఇంగ్లీష్ మీఇయా హైస్కూల్, హెచ్.బి. మోడల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం కరస్పాండెంట్ షేక్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసిపి నాయకులు హాజరై మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు ఆధ్యాత్మికంతో పాటు విద్య నేర్చుకోవాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. సమాజంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా తయారు కావాలన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థుల చేసిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించారు. కార్యక్రమంలో మైనార్టీ ప్రముఖులు జిలాన్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎంకు వినతి పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

దూదేకుల సంఘానికి స్థలం మంజూరు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

దూదేకుల సంఘానికి స్థలం కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా కోరారు. ఆదివారం డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్ బాబుకు దూదేకుల ముస్లిం కమ్యూనిటి హాల్, కబారస్థాన్‌కు స్థలం మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ జిల్లాలో దూదేకుల ముస్లిం సోదరులు 1.5 లక్షల మంది ఉన్నారని తెలిపారు. వారికి జిల్లా కేంద్రమైన కడపలో కమ్యూటీ హాల్, కబారస్థాన్ కోసం స్థలం ఇచ్చి అభివృద్ధి కి దోహదపడాలని కోరారు. దీనిపై స్పందించిన అంజాద్ బాషా, సురేష్ బాబు కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్ కు సిపారస్సు చేసి వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాలా పెద్దన్న, రాష్ట్ర నాయకులు పగిడాలా ఓబులేసు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయిప్ప, అలీ బాషా, ఖాదరయ్య, సుభాన్, బాబయ్య, దుర్గం దస్తగిరి, రహీమ్, పీరమ్మ, రెడ్డయ్య పాల్గొన్నారు.

బిఇడి కళాశాలల అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో బిఇడి కళాశాలల మనుగడ కోసం బిఇడి కళాశాలల యాజమాన్య అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం ఎల్ఎన్ఆర్ బిఇడి కళాశాలలో సమావేశమయ్యారు. గౌరవాధ్యక్షులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, అధ్యక్షులుగా ఎస్. విజయ్ కుమార్, కార్యదర్శిగా వెంకట శ్రీను, కోశాధికారిగా ఆలీ అక్బర్, ఉపాధ్యక్షులుగా ఒంటి గారి సుధీర్, వై.వి.జయప్రకాశ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అమర్నాథ్ రెడ్డి, చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎన్నికైన అసోసియేషన్ నాయకులు

పెద్దదర్గాలో అల్లరి నరేష్ ప్రార్థనలు

ప్రజాశక్తి - కడప అర్బన్

అమీన్ పీర్ దర్గాను సినీ నటుడు అల్లరి నరేష్ ఆదివారం దర్శించుకున్నారు తాను నటించిన ఉగ్రం చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా యూనిట్ బృందంతో కలిసి అమీన్ పీర్ దర్గాకు విచ్చేశారు. వారికి దర్గా సంప్రదాయం ప్రకారం దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా విశిష్ఠతను అడిగి తెలుసుకున్నారు. దర్గాను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉగ్రం సినిమాను ప్రేక్షకులు ఆదరించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఉగ్రం సినిమా ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని కోరారు.

మహా ఉద్యమానికి సిద్ధం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - బద్వేలు

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఖాళీల భర్తీ కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అధ్వర్యంలో మహా ఉద్యమానికి సిద్ధం కావాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. డివైఎఫ్ఐ యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు .కానీ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించందని పేర్కొన్నారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అధికారంలోకి వస్తే ఏటా డిఎస్‌సి, జాబ్ కేలండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి మరచి పోయారని వాపోయారు. ఉద్యోగాలు అడిగితే ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్బంధం విధిసోతందన్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ, వేల రూపాయలు డబ్బులు ఖర్చులు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను కలుపుకుని ఛలో విజయవాడ కు కుడా పిలుపును ఇస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్, కడప నగర కార్యదర్శి డి.ఎం ఓబులేసు, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, మహిళ విభాగం కన్వీనర్ గురుదేవి, కో– కన్వీనర్ నాగేశ్వరి, సువర్ణ, నాగార్జున, ప్రవీణ్,రమణా రెడ్డి, సుబాన్, యూసఫ్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల కాంతి కిరణం 'కిరణ్'

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ ఉద్యోగుల ఉద్యమ నేత, కాంతి కిరణం కిరణ్ అని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో కిరణ్ నాలుగవ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేసే వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేశారని తెలిపారు. 2007లో దాదాపు ఎనిమిది వేల ఉద్యోగాలు సాధించి పెట్టారన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కం ప్రెసిడెంట్ ఎన్.శివశంకర్ మాట్లాడుతూ కిరణ్ తన కుటుంబాన్ని పక్కనపెట్టి, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయక తన కుమారుని కోల్పోయినా కూడా కార్మికుల, ఉద్యోగుల, విద్యుత్ సంస్థల మనుగడ కోసం నిరంతరం శ్రమించిన యోధుడని ప్రశంసించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి కె.వి.సురేంద్రబాబు, జిల్లా కార్యదర్శి నందీశ్వర్‌రెడ్డి, రామాంజినేయులు, పుల్లయ్య, రమేష్, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సలావుద్దీన్

హజ్ యాత్రికులకు తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

హజ్ యాత్రకులకు వైసిపి ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అన్యాయం చేసిందని ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ మండిపడ్డారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి హజ్‌కు వెళ్లడానికి విజయవాడకు ఇమిగ్రేషన్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం హజ్ యాత్ర వెళ్లే మైనార్టీలకు రేట్లు విపరీతంగా పెంచడం దారుణమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హజ్ యాత్రికులు హైదరాబాద్ నుంచి వెళ్ళేటప్పుడు ఒక్కొక్కరికి రూ.3.5 లక్షలు ఖర్చు అయ్యేదని, అదే ఎపి రాష్ట్రం నుంచి ఒక్కొక్క యాత్రికుడికి రూ.3.88 లక్షలు పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒకొక్క హజ్ యాత్రికుల నుంచి రూ.85వేల అధికంగా తీసుకోవడం అవసరం ఏముందని పేర్కొన్నారు. ఈ డబ్బులు ఎక్కడికి వెళుతున్నాయని ప్రశ్నించారు. హజ్ యాత్ర అనేది ఎంతో పవిత్రమైందన్నారు. ముస్లింలు గౌరవంగా భావించే హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాల్సింది పోయి, వ్యతిరేకంగా వ్యవహరించడం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు.



అర్పణల పండగలో మహిళలు

ఘనంగా అర్పణల పండుగ

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని సిఎస్ఐ సెంట్రల్ చర్చ్‌లో ఆదివారం ఉదయం కృతజ్ఞత అర్పణల పండుగను ఘనంగా నిర్వహించారు. సిఎ స్ఐ సెంట్రల్ చర్చ్ రాయలసీమ అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డాక్టర్ టి ఐజక్ వరప్రసాద్ సతీమణి సి.డి భారతి ఐజాక్ తల్లి కృతజ్ఞత అర్పణల పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో కడప సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ ఉమెన్ ఫెలోషిప్ అధ్యక్షురాలు సరస్వతి మత్తయి బాబు, ఉపాధ్యక్షురాలు స్వరూపారాణి రాజన్న, కార్యదర్శి గ్రేస్ ప్రమీల సాగర్, సంయుక్త కార్యదర్శి జంబారపు రాజామణి రాజు, కోశాధికారి కళ్యాణి విజయ్ కుమార్, ఉమెన్ ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీలను విస్మరించిన టిడిపి

ప్రజాశక్తి - కడప

గత టిడిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను విస్మరించింది అని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం అన్నారు. ఆదివారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చెన్నూరు వద్ద 30 అడుగుల గుంతలో హజ్ హౌస్ కట్టారని అన్నారు. వరద నీళ్లు వస్తే మునిగిపోతుందన్నారు. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీని గత టిడిపి ప్రభుత్వం విస్మరించిందన్నారు .ముస్లిం వ్యతిరేక ద్రోహులు టిడిపి నాయకులని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తి సహకారం అందిస్తుంది అని చెప్పారు. దీనిపై టిడిపి నాయకులు అనవసర రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'పది'లో మెరిసిన ఆణిముత్యాలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చెన్నూరు



పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చెన్నూరు జడ్పి హైస్కూల్ విద్యార్థి అన్వర్ హుసేన్ 576, జి. లక్ష్మి జాస్మిత 561, రావణపల్లె జడ్పి హైస్కూల్ విద్యార్థి బి. కీర్తనరెడ్డి 558 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

టాపర్‌గా నిలిచిన ప్రత్యక్ష రెడ్డి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల



పదో తరగతి ఫలితాలలో ఆంటోనీ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రత్యక్షరెడ్డి 591 మార్కులు సాధించి టాపక్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను ప్రిన్సిపల్ సునందరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. తమ పాఠశాలకు చెదిన 64 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలియజేశారు.

'నారాయణ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -బద్వేలు


విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

స్థానిక తెలుగుగంగ కాలనీలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. వారిలో నిత్య శ్రావణి 589, ఆయేషా బేగం (583), ప్రణీత (578), అనుష్క (578) సాధించారు. 40 మంది విద్యార్థులకు 21 మందికి పైగా 500 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు పాఠశాల ఎజిఎం రామ మోహన్ రెడ్డి విద్యార్థులను ప్రశంసిస్తూ భవిష్యత్తులో బాగా చదివి మంచి స్థాయిలోకి చేరుకోవాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ కిషోర్ మాట్లాడుతూ పాఠశాలకు మంచి ఉత్తీర్ణత రావడం చాలా సంతోషకరమన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పూల బొకేతో ప్రశంసించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురామిరెడ్డి, పావని, లలిత, ఎఒ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి-కడప సిటీ



నగరంలోని నాగరాజుపేట ఎంపిఎల్‌కార్ప్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వై.లక్ష్మీ భవిత 566, పి.వి.గౌతమ్ రెడ్డి565,ఎస్.జహీర 560 మార్కులు సాధించారు. వై.లక్ష్మీ భవిత స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఆమె తల్లి దండ్రులు వై.హరికృష్ణ, టి.నిర్మల ఆనందం సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించినందుకు విద్యార్థి బంధువులు అభినందించారు.

ఫలితాల్లో పవన్ ప్రభంజనం

ప్రజాశక్తి - కడప అర్బన్



పదవతరగతి పరీక్ష ఫలితాల్లో నగరంలోని అక్కాయపల్లెలో ఉన్న పవన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పవన్ విద్యాసంస్థల అధినేత లెక్కల జోగి రామిరెడ్డి తెలిపారు. వందశాతం ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ఎన్.చరణ్‌కుమార్ రెడ్డి, 588/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా, టి.అక్షయ 585 సాధించి 2వ స్థానంలో, పి.శ్రీనివాసులు 585 మార్కులు సాధించి 3వ స్థానంలో నిలిచారని చెప్పారు. 80 మంది విద్యార్థుల్లో 500లకు పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

ఫలితాల్లో విజయభేరి

ప్రజాశక్తి - కడప అర్బన్


విద్యార్థులతో గురుకుల్ విద్యాపీఠ్ యాజమాన్యం

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గురుకుల్ విద్యా పీఠ్ విద్యార్థులు విజయభేరి మోగించి నగరంలో ఉత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ ఎ.వెంకటేశ్వర్లు, సిఇఒ ఎ.ఎల్. వివేకానంద, డైరెక్టర్స్ ఎ.వీర కుమారి, పల్లవి తెలిపారు. పి.సుజన 589/600, ఎ.పావణిరెడ్డి 581, వందన 580, బి.హృతిక 580, ఎ.మాధవి 576 మార్కులు సాధించారని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులు, అధ్యాపకులను అభినందించారు.

నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థుల అత్యున్నత ఫలితాలు

ప్రజాశక్తి - కడప అర్బన్



పదవతరగతి పరీక్ష ఫలితాల్లో నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఎం.శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. 580కి పైగా మార్కులు 32 మంది, 540 పైగా మార్కులు 218, 500 పైగా మార్కులు 316 మందికి వచ్చాయని చెప్పారు. పరీక్షలకు హాజరైన వారిలో సగం మందికి పైగా 90శాతం మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. సి.దేసిహ 594/600, ఎం.శ్రీలేఖ 591, ఆర్.శ్రీనిధి 589, ఎ.స్టెల్లా పెర్సిస్ 589, సి.మనోజ్ఞ 589, ఎస్.ఎండి.ఆఖీబ్ 589, టి.వర్షిణి 588, ఎస్.సనాఆఫ్రీన్ 588, ఎ.షైనీ ప్రగతి రాజె 588, పి.వి.మాధురి 587, సి.సుహాని 587, ఎస్.ఎండి.ఆజాన్ తౌఫిక్ 587, ఎం.భవ్య 587, జి.మహతి 586, వి.అన్నికా రెడ్డి 585, ఆర్.రిత్విక్ 585, సి.నీహారికా 585 మార్కులు సాధించారని చెప్పారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను చైర్మన్, డైరెక్టర్, డీన్ కులాయప్ప, ప్రిన్సిపల్ కృష్ణవేణి, హెచ్ఎం వీరశివ అభినందించారు.

కెఎస్ఆర్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్



నగరంలోని దేవునికడప రోడ్లులో ఉన్న కెఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి పగడాల సెహ్నా ఉత్త మార్కులు సాధించారని కరస్పాండెంట్ కదిరి కిషోర్ తెలిపారు. 554/600 సాధించారని పేర్కొన్నారు. విద్యార్థి, తల్లిదండ్రులు, అధ్యాపకులను అభినందించారు.

బాలవికాస్ విద్యార్థుల విజయ పరంపర

ప్రజాశక్తి - కడప



2022 -23 విద్యాసంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కడప బాలవికాస్ హై స్కూల్ విద్యార్థులు విజయ పరంపరం మోగించినట్లు స్కూల్ డైరెక్టర్ గంగయ్య తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో వి. లోహిత 595/600 మార్కులు సాధించి జిల్లాలో రెండవ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. కె.వి. సాయి ప్రియాంక 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించిందని తెలిపారు. 580 మార్కుల నుండి 595 మార్కుల వరకు 13 మంది విద్యార్థులు, 550 మార్కుల నుండి 595 మార్కుల వరకు 45 మంది విద్యార్థులు, 500 మార్కుల నుండి 595 మార్కుల వరకు 95 మంది విద్యార్థులు, 450 మార్కుల నుండి 595 మార్కుల వరకు 130 మంది విద్యార్థులు, 400 మార్కుల నుండి 595 మార్కుల వరకు 145 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ గంగయ్య తెలిపారు. ఇంతటి అత్యుత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి, సహకార అందించిన తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు, డైరెక్టర్ గంగయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

వెంకటేశ్వర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల



10వ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ వేంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక మంది ఉన్నత మార్కులు సాధించి పోరుమామిళ్ల పట్టణంలో ఘన విజయం సాధించారని ప్రిన్సిపల్ పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన వారిలో ఏడుగురు విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారన్నారు.12 మంది విద్యార్థులు 570 మార్కులు పైగా సాధించగా,20 మంది విద్యార్థులు 560 మార్కులు పైగా సాధించి ఉన్నత మార్కుల ఉత్తీర్ణత శాతం లో పట్టణంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. 64 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. ఘనవిజయం సాధించిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండెంట్ కె. పాండురంగారెడ్డి, హెడ్మాస్టర్ టి . ధర్మారెడ్డి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నజ్మల్ అమీన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని పెద్ద దర్గా సమీపంలో ఉన్న నజ్మల్ అమీన్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో తమ ప్రతిభ చాటారు. రేష్మ 542/600 మార్కులు సాధించారు. ఉస్మాన్ 525 మార్కులు సాధించారు. వీరిద్దరూ స్కూల్ మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు.

పదో తరగతిలో ప్రభంజనం సృష్టించిన శ్రీ చైతన్య

ప్రజాశక్తి - వేంపల్లె



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో చక్రపాణిరెడ్డి

పదో తరగతిలో పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే రెండవ స్థానంలో వేంపల్లె శ్రీచైతన్య పాఠశాల నిలిచిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. శ్రీచైతన్య పాఠశాలకు చెందిన మోపూరి సమత అనే విద్యార్థికి 595 మార్కులు సాధించినట్లు చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, శ్రీచైతన్య రెడ్డి అభినందించారు. పాఠశాలలో 164 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. మోపూరి సమతకు 595, వర్షితకు 591, పుట్టా కిషోర్‌కు 587, పిజి యశ్వంత్‌కు 587, మాలశ్రీ 586 మార్కులు సాధించినట్లు చెప్పారు. 590పైగా మార్కులను 10 మంది విద్యార్థులు సాధించారన్నారు. 550 మార్కులు పైగా 70 మంది, 500 మార్కులు పైగా 139 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు చెప్పారు.

'ఉషాకిరణ్' అద్భుత ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె


విద్యార్థులతో కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, అభినందించారు. తమ పాఠశాలకు చెందిన 93 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. గుగ్గిళ్ల శ్రీలక్ష్మి 585 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. అలాగే విశ్వతేజ 583 మార్కులు, వెంకట లావణ్య 580 మార్కులు, సోమశేఖర్ రెడ్డి 578 మార్కులు, పూజిత 577 మార్కులు, కీర్తి 577 మార్కులు, నందిని 576 మార్కులు సాధించారని చెప్పారు. 570కి పైగా మార్కులు 16 మంది విద్యార్థులు సాధించగా, 540కి పైగా మార్కులు 54 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రయివేట్ విద్యాసంస్థల హవా

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రయివేట్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలో 600కు 590 మార్కులు ఎస్.పరమేశ్వర్ ఒడ్డి సాధించి ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. తర్వాత 586 మార్కులతో భూలక్ష్మి, 585 మార్కులతో శాలెం రాజు, 581 మార్కులతో సృజన్‌కుమార్, ఉన్నారన్నారు. 500పైన 60 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. టికెఆర్ జీవనజ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.చిన్న గురుశేఖర్ యాదవ్ మాట్లాడుతూ డివి సుధీర్‌రెడ్డి 589 మార్కులతో జమ్మలమడుగు పట్టణంలో రెండవ స్థానంలో నిలిచాడన్నారు. 582 మార్కులతో ఎం.లిఖిత, 580 మార్కులతో పి.జాస్లిన్ ఉన్నారన్నారు. విశ్వజ్యోతి కరస్పాండెంట్ మారెడ్డి మాట్లాడుతూ 588 మార్కులను ఎం.నారాయణరెడ్డి సాధించారన్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ 587 మార్కులతో చర్మిల, 585 మార్కులతో జయశ్రీ, 584 మార్కులతో పవన తేజస్విని ఉన్నారన్నారు. మొత్తం 32 మంది పరీక్ష రాయగా 24 మందికి 500 పైబడి మార్కులు రాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 584 మార్కులు భరత్‌కుమార్‌రెడ్డి సాధించారని గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ శేషారెడ్డి అన్నారు. 100 శాతం ఉత్తీర్ణత తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. పద్మావతి హైస్కూల్ కరస్పాండెంట్ చంద్రఓబులరెడ్డి మాట్లాడుతూ జిఅక్షయకు 580 మార్కులు వచ్చాయన్నారు. చల్లపల్లి హైస్కూల్ కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నాగసిరికి 580, సుచరిత 578, టి.నవీన్, సాయిమోక్షజ్ఞ రెడ్డికి 576 మార్కులు వచ్చాయన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



మండల పరిధిలోని ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు శనివారం విడుదలైన పది ఫలితాలలో సత్తా చాటారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) టౌన్ ఫస్ట్ విద్యార్థులు సాయి కౌశిక్ 573 మార్కులతో ప్రథమ స్థానం, జ్ఞాతిక గౌరి 561 మార్కులతో ద్వితీయ స్థానం, బిందు 557 మార్కులతో తృతీయ స్థానంలో నిలవగా 91 మందికి గానూ 77 మంది ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలో ప్రభుత్వ పాఠశాల ప్రథమస్థానంలో నిలవడంతో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ విద్యార్థులచే కేక్ కట్ చేయించి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, గంగాధర్‌రెడ్డి, శశికళ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ మాజీ చైర్మన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు అభినందించారు. శ్రీ విద్యాధరి చిన్నారులు ఎప్పటిలాగే వందశాతం ఫలితాలతో పట్టణంలో అగ్రస్థానంలో నిలిచారు. 580 మార్కులతో వంగల చాతుర్య మొదటి స్థానంలో నిలవగా, తర్వాతి స్థానంలో మోక్షజ్ఞ 577 మార్కులు, చైత్ర, రిషిత, ఆకాంక్ష 575 మార్కులు సాధించగా, 574 మార్కులతో హిమశ్రీ, 570 మార్కు లతో ఆర్ సౌమ్య రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, సిఇఒ భానుప్రకాష్ అభినందించారు. **పోలీస్ ఆఫీసర్ కావాలనేది ఆశయం..** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్‌లో పదవ తరగతి చదువుతున్న కౌశిక్ అనే విద్యార్థి 573 మార్కులు సాధించి పాఠశాల టపర్‌గా నిలిచారు. కౌశిక్ తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తండ్రి బాల కుళాయప్ప లారీ డ్రైవర్, తల్లి చౌసిన్‌బీ కూలి పని చేస్తుంది. వీరికి ఒక కూతురు ఇద్దరు కుమారులున్నారు పెద్ద కుమారుడు బీటెక్ చదువుతుండగా, కూతురు పాలిటెక్నిక్, మూడవ కుమారుడు కౌశిక్ పదిలో ఉత్తమ మార్కులు సాధించాడు. విద్యార్థి కౌశిక్ మాట్లాడుతూ బాగా చదువుకొని పోలీస్ ఆఫీసర్ కావాలన్నదే తన లక్ష్యమని అన్నారు.

విజేత పాఠశాల విద్యార్థుల ప్రతిభ...

ప్రజాశక్తి-చాపాడు



స్థానిక విజేత హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్స్ వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్ రెడ్డి తెలిపారు. డి.ప్రణయ్ సాయి 570 మార్కులతో మండలస్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడన్నారు. హరినాథ్‌రెడ్డి 559 మార్కులు, వర్షిత 539 మార్కులు సాధించి పాఠశాలలో రెండు, మూడవ స్థానంలో నిలిచారని తెలిపారు. **స్వామి వివేకానంద పాఠశాలలో..**మండలంలోని చిన్న గురువలూరు గ్రామంలోని శ్రీ స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. శివరోహిత్ 562 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో, మండలస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు.



ఎం.కృష్ణవేణి 547, టి.ప్రత్యూష 538 మార్కులు సాధించారని తెలిపారు. మిగిలిన విద్యార్థులు మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు.

గీతాంజలి విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు




శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గీతాంజలి విద్యార్థులు విజయకేతం ఎగురవేశారు. జష్విత 578, వైభవ్‌రెడ్డి 570 మార్కులు సాధించారు. ఈ ఉన్నత పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు ఫరీక్ష రాయగా.. వీరిలో 15మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించినట్లు కరెస్పాండెంట్ శివరామిరెడ్డి తెలిపారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ రవీంద్ర విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


అభినందిస్తున్న కరస్పాండెంట పల్లెటి ప్రభాకర్‌రెడ్డి

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ రవీంద్ర విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వై.గీతాంజలి 591మార్కులు సాధించి టౌన్ సెకండ్‌గా నిలిచారు. ఎ.వి.లిఖిత 586 మార్కులు, వై.బి.శివమహిత 582 మార్కులు, యం.నాగగాయత్రి 579 మార్కులు సాధించారు. ఈ పాఠశాల నుండి 55 మంది పరీక్షలు రాయగా వందశాతం ఫలితాలను సాధించారు. 27 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారు. ప్రతి ఇద్దరిలో ఒక్కరికి 500 పైబడి మార్కులు వచ్చాయి. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి కరస్పాండెంట్ పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖాజావలి కృతజ్ఞతలు తెలిపారు.



గౌతమ్ ఘన విజయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘనవిజయాన్ని సాధించారు. వి.మునిహాసిని 588, యం. కీర్తన 586, ఎ.కృష్ణ 585, యస్.విఖ్యాత 582, జి.మంజునాధ్ 580 మార్కు లు సాధించారు. 168 మంది పరీక్ష రాయగా 162 మంది ఉత్తీర్ణులై 96.42 శాతం ఫలితాన్ని సాధించారు. 550కుపైగా మార్కులను 35మంది సాధించారు. మంచి ఫలితాన్ని సాధించిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ టి.సుధీర్, డైరెక్టర్ టి.సి.యం.నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వందశాతం ఫలితాలను సాధించిన టివిఆర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

శనివారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టివిఆర్ ఉన్నత పాఠశాల వంద శాతం ఫలితాలను సాధించింది. ఈ పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60 మంది ఉత్తీర్ణులై మంచి ఫలితాలు వచ్చాయి. బి.వైష్ణవి 579, యం.లావణ్య 578, యం.ఉమామహేశ్వరరెడ్డి 577 మార్కులు సాధించారు. 36 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు జ్యోతినాయర్ కృతజ్ఞతలు తెలిపారు.

జీవనజ్యోతి విద్యార్థుల ప్రభంజనం

పజాశక్తి - ప్రొద్దుటూరు


విద్యార్థులతో జీవనజ్యోతి యాజమాన్యం

పదవ తరగతి పరీక్షాఫలితాల్లో జీవనజ్యోతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఏడు మంది విద్యార్థులు 580కిపైగా మార్కులు సాధించారు. డి.సుధీర్ 589, డి.అవినాష్ 588, కె.ప్రణతి 587, యం.మన్విత 585, బి.గణేశ్ 584, యం.లిఖిత 582, పి.జాస్మిం 580 మార్కులు సాధించారు. 119 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి అభినందించారు.

గోపీకృష్ణ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



పదవ తరగడి పరీక్షాఫలితాల్లో గోపీకృష్ణ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఎస్.చైతన్యకుమార్ 585, కె.లక్ష్మిసాయిరాం 584 మార్కులు, పి.సుమంత్ 563 మార్కులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

85 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - లింగాల



మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ నారాయణరెడ్డి తెలిపారు. లింగాల, వెలిదండ్ల, కోమనూతల, పార్నపల్లి, పెద్ద గుడాల, బోనాల తదితర గ్రామాల 259 విద్యార్థులు పరీక్షలు రాయగా 219 మంది ఉత్తీర్ణత సాధించారు. వెలిదండ్ల గ్రామానికి చెందిన నవ్య 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఇప్పట్ల బాలయోగి గురుకుల పాఠశాలలో 56 మంది విద్యార్థులకు 46 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఇందులో ధనలక్ష్మి అనే విద్యార్థి 546 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ..

ప్రజాశక్తి - వల్లూరు



మండలంలోని గంగాయపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 96 మంది పరీక్ష రాయగా 84 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కొందరు 550 మార్కులు దాటి ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు యు.మోక్ష అభినయ్ 563, ఎస్ .లక్ష్మి 560, కె.సాయి లక్ష్మి 556, టి.పల్లవి 554 మార్కులు సాధించడం పాఠశాలకు మంచి పేరు తేవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ఉచిత వడుగులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు


దుస్తులు, సరుకులు పంపిణీ చేస్తున్న ముల్లా జానీ

పట్టణంలోని హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్‌వలి దర్గా వద్ద గల మదరస ఏ ఫజులుర్రహమానియా దారుల్ ఉలూమ్‌లో జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రీ అధ్యక్షతన గురువులు సయ్యద్ షా నయీమ్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం చిన్నారులకు ఉచితంగా వడుగులు (ఖాత్నా)కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 1వ వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ హాజరయ్యారు. వడుగులు చేయించుకున్న చిన్నారులకు నిర్వాహకులు నిత్యావసర వస్తువులు ఉచితంగా అందించారు. గురువులు మోషిన్ పాషా ఖాద్రి, తహసీన్ పాషా ఖాద్రి, హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్ వలీ దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె : జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వనజా కుమారి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 8నుండి జూన్ 16వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు చదవడం, రాయడం, పాటలు, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, చెస్ వంటి విజ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు తెలిపారు.

పులివెందుల టౌన్ : పులివెందుల గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠకులు గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, మ్యూనిబాబు, రాజేశ్వర రెడ్డి, మధు, మహేష్, కాశిరెడ్డి, నాగ రంగేష్, జయరాజ్, సూర్యచంద్ర రెడ్డి, కృష్ణకుమార్, లాయర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బాబు, పాల్గొన్నారు.

అందుబాటులోకి వైద్యసేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఫలితంగా ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, ఇది సంతోషించతగ్గ విషయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆదివారం వీరగాయిత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నూతన భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి వైద్యులు డాక్టర్ వీరప్రసాదరెడ్డి, డాక్టర్ సుమిత్ర దంపతులు తనకు మంచి మిత్రులన్నారు. వీరు 11ఏళ్లుగా స్థానికంగా వైద్య వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. గతంతో పోలిస్తే వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. దాదాపుగా రోగాలను నయం చేయగలిగే పరిస్థితి ఉందన్నారు. వైద్యులు పూర్తిగా వాణిజ్యధోరణిని అవలంభించకుండా పేదరోగుల పరిస్థితిని కూడా అర్థం చేసుకొని వారికి స్వస్థత చేకూరేలా వ్యవహరించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు రామమునిరెడ్డి, సుబ్బరాయుడు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

ప్రజాశక్తి - వీరపునాయునపల్లె (వేంపల్లె)

సరదా కోసం పాపాఘ్ని నదిలోకి తోటి స్నేహితులతో ఈతకు వెళ్లి హరీష్ (19) అనే యువకుడు మృతి చెందిన సంఘటన అనిమెల సమీపంలోని పాపాఘ్ని నదిలో జరిగింది. మృతుని బంధువులు, స్థానికుల వివరాలు మేరకు.. వీరపునాయునపల్లె మండలంలోని అనిమెల గ్రామానికి చెందిన హరీష్ ఇంటర్ చదువుతున్నాడు. అనిమెల గ్రామంలో మూడు రోజుల నుండి తిరునాళ్ల జరుగుతుండడంతో బంధువుల ఇంటికెళ్లాడు. ఆదివారం మధ్యాహ్నం భోజనం చేసి సంఘమేశ్వర ఆలయం సమీపంలో ఉన్న పాపాఘ్ని నదిలోకి ఈతకు వెళ్లారు. నదిలో ఇసుక కోసం తీసిన గుంతల్లో నీళ్లు ఉండడంతో వాటిల్లో ప్రమాదవశాత్తు పండు, హరీష్ అనే ఇద్దరు యువకులు ఇరుక్కుపోయారు. చూసిన తోటి స్నేహితులు ముందుగా పండు అనే యవకుని కాపాడారు. హరీష్ కోసం నీటిలో వెతికి బయటికి తెచ్చి వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే హరీష్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎపి విద్యార్థులకు రక్షణ కల్పించాలి : కాంగ్రెస్

ప్రొద్దుటూరు : అల్లర్లు, హత్యాకాండలు, ఆస్తుల ధ్వంసంతో మణిపూర్ రాష్ట్రం అట్టుడికిపోతోందని, ఈ పరిస్థితుల్లో ఆ రాష్ట్రంలో ఉన్న మన విద్యార్థులను క్షేమంగా తమ ఇంటికి చేరేలా జగన్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ కోరారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఇప్పటికే 70మందికి పైగా విద్యార్థులు చనిపోవడం బాధాకరమన్నారు. బిజెపి పాలనలో మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. అక్కడ వారికేమైనా ముప్పు జరిగితే వైసిపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఎపి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విమానాలు ఏర్పాటు చేసి విద్యార్థులను క్షేమం గా వారి ఇళ్లకు చేర్చాలని కాంగ్రెస్‌పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

తెలుగు ప్రజల యోధుడు 'అల్లూరి'

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

వేంపల్లె : భారత స్వతంత్ర సంగ్రామంలో తెలుగు ప్రజల గర్వించదగ్గ యోధుడు అల్లూరి సీతారామరాజు అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు వర్థంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో సీతారామరాజు చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మన్యం ప్రజల విముక్తి కోసం ఆర్థిక, సాంఘిక సముద్ధరణ కోసం తన సుఖాలను కూడా త్వజించిన త్యాగమూర్తి అల్లూరి అన్నారు. అలాగే గీతాంజలి రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. రవీంద్రుడు రచించిన జాతీయ గీతం జనగణమన దేశభక్తికి, జాతీయ స్ఫూర్తికి ప్రతీక అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

రోప్‌జంప్ పోటీల్లో ప్రథమస్థానం

దువ్వూరు : మండలంలోని కృష్ణంపల్లె గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్, సయ్యద్ దస్తగిరమ్మ దంపతులకు చెందిన రెండవ కుమార్తె సయ్యద్ షఫీయా, దువ్వూరు గ్రామానికి చెందిన ఓబన్న, జయమ్మ దంపతుల కుమార్తె నిహా రిక రోప్‌జంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలి చారని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠ శాల ప్రిన్సి పల్ మల్లేశ్వరి ఒక ప్రకట నలో తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన తమ విద్యా ర్థులు మరెన్నో విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. వీరు ఆళ్ళగడ్డ లోని భారతి విద్యా మందిర్ పాఠశాలలో జరిగిన పోటీల్లో గోల్డ్, సిల్వర్, సిల్డ్ మెడల్స్, మెరిట్, పార్టిసిపేట్ సర్టిఫికెట్స్ సాధించారన్నారు. వీరు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 20న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని జిల్లాలో పోటీలో పాల్గొంటారని తెలిపారు. పిఇటి రమణమ్మ హర్షం వ్యక్తం చేశారు.


షఫియా, నిహారిక

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 మే 2023
5
అన్నమయ్య



నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి- రాయచోటి

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు.అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి పట్టణ అభివృద్ధే తమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పేర్కొన్నారు. రాయచోటి మున్సిపాల్టీలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా ఇతర విషయాలను ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో వివరించారు.



ముఖా ముఖి..

మున్సిపాలిటీ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నాయి? గృహాలు, జనాభా వివరాలు తెలపండి?

పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. దాదాపు 28 వేల గృహాలు ఉన్నాయి. దాదాపు లక్ష 10 వేల జనాభా ఉన్నారు. అందరికీ అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం.

పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. వ్యాపార సంస్థల యజమానులతో సమావేశమై సంపూర్ణ ప్లాసిక్ నిషేధం కోసం టీమ్‌లు ఏర్పాటు చేశాం. విడతల వారిగా పటిష్ట చర్యలు తీసుకుంటాం.

ఫ్లెక్సీల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇప్పటికే అనుమతులు లేని ఫ్లెక్సీలు తొలగించాం. తప్పనిసరిగా మున్సిపాలిటీ అనుమతి పొంది నిర్దేశిత చాలానా రుసుం చెల్లించి నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే ఫెక్సీలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.

పట్టణంలో కుక్కలు, పశువులు నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

పట్టణంలో కుక్కల నిర్మూలన కోసం ఇప్పటికే గత వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం. తిరుపతికి చెందిన అనిమల్ కేర్ వారు కుక్కలను పట్టారు. అలాగే కుక్కలకు ఎబిసి ఎఆర్‌వి అనే వ్యాక్సిలను వేయిస్తున్నాం. కుక్కలు, పశువుల నిర్మూలన ఇంకా కొనసాగుతుంది. రోడ్లపై విచ్చల విడిగా వదిలేసిన పశువుల యజమానులకు నోటీసులు అందించి, ఎవరు ముందుకు రాకపోతే పోలీస్ సహకారంతో గోశాలకు తరలిస్తున్నాం.

పట్టణ ప్రజలకు ప్రభుత్వ పథకాలను ఎలా అందించాలని భావిస్తున్నారు?

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలలో వాలంటీర్ల ద్వారా ప్రజలకు పథకాలు సరైన సమయంలో దరఖాస్తు చేసుకునే విధంగా వాలంటీర్లు పనిచేస్తున్నారు. 25 సచివాలయలోని దాదాపు 220 మంది సిబ్బంది 427 మంది వాలంటీర్ల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడూ చేరవేస్తున్నాం.

విషాదం

అన్నమయ్య జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సరదాగా ఈత కోసం వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. చేపల వేటకు వెళ్లి మరో వ్యక్తి మృతి చెందారు. రాజంపేట మండలం ఊటుకూరు చెరువులో యువకులు, పెద్దతిప్పసముద్రం మండలంలో ఓ వ్యక్తి మృత్యువాత పడ్డారు. దీంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

- ఊటుకూరు చెరువులో ఇద్దరు యువకులు గల్లంతు
- ఒకరి మృతదేహం లభ్యం, మరొకరి
- కోసం గాలింపు చర్యలు
- పిటిఎంలో మరో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ / బి. కొత్తకోట

ఈత సరదా రెండు ప్రాణాలను బలిగొంది. పాలిటెక్నిక్ పూర్తి చేసి భవిష్యత్తుపై కలలుగంటున్న యువకుడు ఒకరైతే.. కడప ఆర్డీవో కార్యాలయంలో తండ్రి స్థానంలో ఉద్యోగం చేసుకుంటూ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న యువకుడు మరొకరు. స్నేహితులతో కలిసి సరదాగా నలుగురు యువకులు ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని ఊటుకూరు చెరువులోకి ఈతకు వెళ్లారు. కార్తీక్, హేమంత్ అనే యువకులు ఒడ్డున ఉండగా యశ్వంత్ కుమార్ (23), ధనుష్ (20) ఈతకు వెళ్లారు. చెరువులో అక్కడక్కడా గుంతలు ఉండడంతో అక్కడే ఈత కొడుతూ లోతు ఎక్కువున్న ప్రాంతానికి వెళ్లారు. కొద్ది సేపటికి వారు మునిగిపోయి గల్లంతయ్యారు. మిగిలిన ఇద్దరు యువకులు ఇచ్చిన సమాచారం మేరకు హుటాహుటినా అర్బన్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు



మృతిచెందిన యశ్వంత్‌కుమార్

చేపట్టారు. వారిలో యశ్వంత్ కుమార్ మృతదేహాన్ని వెలికి తీశారు. ధనుష్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడు తున్నారు. మృతుడు పాలిటెక్నిక్ చేశాడు. తండ్రి మరణించడంతో తల్లి ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తూ కుమారుడికి ఉపాధి కోసం ప్రయత్నిస్తున్నారు. గల్లంతైన ధనుష్ పట్టణంలోని గంగిరెడ్డిపాలెంలో ఉంటూ కడప నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించేవాడు. రోజూ రాజంపేట నుంచి కడపకు వెళ్లి వచ్చేవాడని, ఆదివారం సెలవు కావడంతో సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధనుష్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

పిటిఎంలో మరొకరు..

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు పిటిఎం మండలం పులికల్లు సమీపంలో చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులు సమాచారం అందించగా వారు అక్కడికి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు హరిజనవాడకు చెందిన మిట్టపల్లి కిట్టన్న (45)గా గుర్తించారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సదరు వ్యక్తి చేపల వేటకు వెళ్లి మృతి చెందాడా లేక ఇతర కారణాల చేత చనిపోయాడా అనే విషయాలు పోలీసులు విచారిస్తున్నారు.



కిట్టన్న మృతదేహాన్ని వెలికి తీస్తున్న స్థానికులు



షోమూముల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, కడప మేయర్

షోరూముల ఏర్పాటు హర్షణీయం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలో ఇంటీరియర్ షో రూములు ఏర్పాటు కావడం హర్షణీయమని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని చిత్తూరు మార్గంలో ప్రొపయిటర్ నాగేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ లైఫ్–1, స్టెప్ సొల్యూషన్‌ను కడప మేయర్ సురేష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలలో మాడ్యులర్ కిచెన్, బెడ్ రూమ్ తదితర గదులను అందంగా త్రీడి డిజైన్‌లలో త్వరితగతిన సేవలను స్మార్ట్ లైఫ్ సొల్యూషన్ అందిస్తారన్నారు. మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలును పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, జానం రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు.



యోగా సాధన చేస్తున్న మహిళలు

మహిళలకు యోగా శిక్షణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక శ్రీకృష్ణాకల్యాణ మంటపంలో జ్యోత్స్న మెటర్నిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జ్యోత్స్న జశ్వత్ రాయల్ మాట్లాడుతూ యోగా సాధనకు విశేష స్పందన లభించిందని తెలిపారు. ప్రముఖ యోగా టీచర్ వైష్ణవి (బెంగళూరు) గర్భిణులు ఎదుర్కొంటున్న సమస్యలను యోగా ద్వారా ఎలా అధిగమించాలో చక్కగా వివరించారని చెప్పారు. సాధారణ కాన్పు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భదారణ సమయంలో ఎదురయ్యే సమస్యలు, కాన్పు సమయంలో నొప్పులను భరించగలిగే స్థాయి గురించి తెలియజేశారన్నారు. షుగర్, బిపి, కాళ్లవాపుల నియంత్రణ, నిద్రలేమి సమస్యల నివరణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారన్నారు.

బలహీన వర్గాలకు పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైసిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని 24వ వార్డు సచివాలయం, 33వ వార్డులో మాసాపేట గొల్లపల్లె, రాజీవ్ స్వగృహలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా శ్రీకాంత్ రెడ్డి పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది అందుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, స్థానిక కౌన్సిలర్ జ్యోష్ణ, నేలపాటి వెంకటేష్, ఆంజనేయులు, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఆసీఫ్ అలీఖాన్, కొలిమి చాన్‌బాష, గౌస్ ఖాన్, జానం రవీంద్రా యాదవ్, అన్నా సలీం, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ, జిఎం డి ఇమ్రాన్ ఇర్షాద్ పాల్గొన్నారు.



మహిళలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



గ్యాస్ స్టవ్ విరతరణ చేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

చైతన్య సేవా సంస్థకు గ్యాస్ స్టవ్ వితరణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక బర్మావీధిలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను ఆదివారం శ్రీ వెంకట సాయి ట్రస్ట్ వారు సందర్శించి రూ.6 వేలు విలువచేసే గ్యాస్ స్టవ్ వితరణ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు సుధాకర్, అంజన్, గుప్తా మెడికల్స్ మరియు షణ్ముఖ్ ఫార్మా ప్రొపయిటర్ మాట్లాడుతూ అనాథ పిల్లలను చేరదీసి వారికి అమ్మనాన్నలా చూసుకుంటున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్‌ను అభినందించారు. తమ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ పరిపాలనాదికారి డాక్టర్ జి.వి.యస్.బాబు, సంస్థ జనరల్ సెక్రెటరీ కవితా రాణి విద్యార్థులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

37 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లిలో లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 37 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, యర్రావారిపాలెం, కేవీ పల్లి, కదిరి, ఎన్‌పి.కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 37 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, మహాలక్ష్మి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

విప్లవ వీరుడు 'అల్లూరి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ జ్యోతిని రచించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని శాసన సభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం బైపాస్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మాట్లాడుతూ బ్రిటిష్ నియంతృత్వ పాలనలో బానిసలుగా మగ్గుతున్న ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో గ్రామీణ జెసిఎస్ కన్వీనర్ల ఇన్‌ఛార్జి మండలం గంగిరెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణ, లక్ష్మీకర్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సత్యాల రామకృష్ణ, పాటూరు శ్రీను, ముజఫర్ అహ్మద్, అబ్దుల్ కరీం, దొరబాబు పాల్గొన్నారు.

ఐదు అంశాలు అమలు చేస్తాం : కాంగ్రెస్

ప్రజాశక్తి- రాయచోటి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు అంశాలు అమలు చేస్తుందని రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లాబకాస్ అన్నారు. ఆదివారం రాయచోటి వీరభద్రస్వామి దేవస్థానానికి కర్ణాటక రాష్ట్రం నుంచి వేలాదిగా విచ్చేసిన భక్తులకు ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో ఈనెల 10న నిర్వహించబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ భారతదేశమంతటా తిరిగి ప్రజల అవసరాలను గమనించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంటగ్యాస్‌తో పాటు గృహజ్యోతి , గృహలక్ష్మీ , అన్న భాగ్య , యువ నిధి, శక్తి వంటి ఐదు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో మేనిఫెస్టోను విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా కిసాన్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దినకర్, తాలూకా మహిళా అధ్యక్షురాల్ను రవణమ్మ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెద్ద దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఉగ్రం చిత్ర బృందం

పెద్దదర్గాలో అల్లరి నరేష్ ప్రార్థనలు

ప్రజాశక్తి - కడప అర్బన్

అమీన్ పీర్ దర్గాను సినీ నటుడు అల్లరి నరేష్ ఆదివారం దర్శించుకున్నారు తాను నటించిన ఉగ్రం చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా యూనిట్ బృందంతో కలిసి అమీన్ పీర్ దర్గాకు విచ్చేశారు. వారికి దర్గా సంప్రదాయం ప్రకారం దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా విశిష్ఠతను అడిగి తెలుసుకున్నారు. దర్గాను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉగ్రం సినిమాను ప్రేక్షకులు ఆదరించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఉగ్రం సినిమా ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని కోరారు.

ముంచుకొస్తున్న 'మోచా' తుఫాన్

ప్రజాశక్తి-కురబలకోట

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోచా తుఫాన్ ముంచు కొస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ భీమేశ్వర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మొదలైన అల్పపీడనం 8న తేదీన అదే ప్రాంతంలో మరల అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉదన్నారు. దీని ప్రభావంతో 9వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత, ఇది దాదాపు ఉత్తరం వైపు సెంట్రల్ బాబ ఆనుకుని ఉన్న ఉత్తర అండమాన్ సముద్రం వైపు కదులుతూ తుఫానుగా మారే అవకాశం ఉందన్నారు. అల్పపీడన ప్రాంతం ఏర్పడిన తర్వాత దాని మార్గం, తీవ్రత వివరాలు తెలియపరుస్తామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరుచుకోవాలని సూచించారు.

కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక

పజాశక్తి-తంబళ్లపల్లె

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2005–2007 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అధ్యాపకులను ఘనంగా శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. గురువులకు పాదపూజ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి. సుధాకర్ నాయక్, నారాయణరెడ్డి ,ఇంద్రసేనారెడ్డి, ఫయాజ్, చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి, నర్మద, శివశంకర్ నాయుడు, రమేష్ రెడ్డి, కనకమ్మ, శ్రీ వీణ , ఉమా, మంజుల , రెడ్డి ఈశ్వరి ,అరుణ ,సునీత రామానుజులు, కిరణ్ , శ్రీకాంత్ ,ప్రవీణ్ పాల్గొన్నారు.



యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఎంప్లాయిస్ యూనియన్‌లో నాయకులు చేరిక

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జీ.వీ నరసయ్య సమక్షంలో వైఎస్ఆర్ అసోసియేషన్ కార్యదర్శి వై.సుబ్బయ్య, ఎడిసి జిల్లా నాయకులు పి.ఆర్ రెడ్డి, కండక్టర్ యు.పి కొండయ్య ఎంప్లాయిస్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. జీవీ నరసయ్య వారికి పూలమాలవేసి సాదరంగా యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఎంప్లాయిస్ యూనియన్ విధివిధానాలు, సాధించిన విజయాల పట్ల ఆకర్షితులై యూనియన్‌లో చేరినట్లు వారు తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న వై.సుబ్బయ్యను ఎంప్లాయిస్ యూనియన్‌లో అడిషనల్ డిపో కార్యదర్శిగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు ఎం.రమణయ్య, జిల్లా ముఖ్య ఉపాధ్యక్షులు చల్లా వెంకటేష్, డిపో కార్యదర్శి బి.సి శేఖర్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్, కోశాధికారి మౌలా, ముఖ్య సలహాదారులు సీనియర్ నాయకులు చలపతి, మ్యాథ్యూస్, చంద్రయ్య, బలరాం, రత్నం, భద్రయ్య, కృష్ణ, చిన్నోడు, పరశురాం, నారాయణ, రహమతుల్లా, నరసింహులు, షేక్ షా పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి-పీలేరు

చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నైనార్ మధుబాల అధ్యక్షతన చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అన్ని శాఖా గ్రంథాలయాల్లో ఈనెల 8 నుంచి 11 వరకు వేసవి శిక్షణా శిబిరాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పీలేరు శాఖ గ్రంథాలయాధికారి అమర్‌నాథ్ మాట్లాడుతూ తమ శాఖా గ్రంథాలయంలోనూ సోమవారం నుంచి వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు పిల్లలు శాఖా గ్రంథాలయంలో తమ విజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడం కోసం అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పిల్లలకు డ్రాయింగ్, చెస్, క్యారమ్స్, పేపర్ ఆర్ట్, కథలు చెప్పడం, పుస్తక పఠనంతో పాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను రిసోర్స్ పర్సన్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పీలేరు శాఖా గ్రంథాలయానికి పంపి, శాఖా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవడం అలవాటు చేయాలని కోరారు. కార్యక్రమాల ద్వారా పిల్లల్లో మంచి సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి పాఠకులు, విద్యార్థులు, పిల్లల తల్లితండ్రులు అందరూ ఆహ్వానితులేనని తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నందలూరులో ఇటీవల ఎలక్ట్రీషియన్ కరిముల్లా కుటుంబ సభ్యులకు ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్ ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు బొజ్జ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. అన్నమయ్య ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రూ.5 వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలక్ట్రికల్ కార్మికులకు ఏ విధమైన సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.కృష్ణమూర్తి, శ్రీరాములు, బాలలింగమూర్తి, షేక్ మహబూబ్ బాషా, మనీ, అక్కి వెంకటరమణ పాల్గొన్నారు.


ప్రతిభ చాటిన విద్యార్థులతో కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

జ్ఞానోదయ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని జ్ఞానోదయ ఇంగ్లీష్‌మీడియం విద్యార్థులు విజయభేరి మోగించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు, డైరెక్టర్ భవానీప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని హిమబిందు 585 మార్కులు, దివ్య 579 మార్కులు, అర్షిన్ తాజ్ 570 మార్కులు, మదీనా 569 మార్కులు, తస్లీమ్ 563 మార్కులు సాధించి నట్లు తెలిపారు. 500 మార్కులు పైగా 35 మంది విద్యార్థులు, 97 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రతి యేటా తమ పాఠశాల ఖ్యాతిని, పేరును, ఇనుమడింప జేస్తున్న విద్యార్థులను, నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల కు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందనలు తెల్పడం తో పాటు సిబ్బంది తో కలసి పాఠశాల ముందు బాణా సంచ కాల్చి సంబరాలు చేసుకొన్నారు. మంచి ప్రతిభ తో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు.

ప్రతిభను చాటుకున్న రాయలసీమ విద్యార్థులు

ప్రజాశక్తి-కలికిరి


ప్రతిభ చాటిన రాయలసీమ విద్యార్థులు

పది పరీక్ష ఫలితాల్లో రాయలసీమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో మండలంలో మొదటి స్థానం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాయలసీమ విద్యార్థిని బి.రూప 588 మార్కులతో మండలంలో మొదటి స్థానం నిలిచింది. రెండవ స్థానంలో ఆదిత్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రవల్లిక 584 మార్కులు, ఆయేషా 579 ద్వితీయ తృతీయ స్థానాలు నిలిచారు. జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో హర్షిత 577 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచింది. మండల టాపర్లు స్థానంలో ఈ ఏడాది కూడా రాయలసీమ విద్యార్థులు ఉండడం పట్ల పాఠశాల యాజమాన్యం రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డిలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ప్రత్యేక ప్రతిభావంతులు స్కూల్లో ఎస్.హరీష్ 500గాను 472 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచారు. రాయలసీమ స్కూల్ విద్యార్థులు 59 మంది పరీక్షలు రాయగా 57 మంది విద్యార్థులు 97 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. 500 పైగా 16 మంది విద్యార్థులు మార్కులు సాధించగా, 400 పైగా 21 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.

వివాహా వేడుకల్లో 'సుగవాసి'

చిన్నమండెం: మండలంలోని సి. పోలేమేరుపల్లెలో ఆదివారం నాడు వివాహం చేసుకున్న వరుడు మల్లికార్జునాయుడు వధువు మంజులలను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలకడ

సమ్మర్ క్యాంపును చేసుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి అమరనాథ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల కేంద్రమైన కలకడ గ్రంథాలయ శాఖలో ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయని జూన్ నెల 6వ తేదీ వరకు సమ్మర్ క్యాంపును జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మదుబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి కథలు వినడం, డ్రాయింగ్ వేయడం, పుస్తక సమీక్షలు, పుస్తక పఠనంలను మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **తంబళ్లపల్లె:** స్థానిక శాఖ గ్రంథాలయంలో 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరము ప్రారంభం అవుతాయని గ్రంథాలయాధికారి ఎస్.జలానిబాషా తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులకు దినపత్రికలు చదివించడం, పుస్తకాలు చదివించడం, యోగ, స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం మరియు క్యారమ్స్ మరియు ఇతర క్రీడాలు నేర్పించడం ఈ శిబిరం ఉద్దేశం అని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి 12గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

కనులపండువగా మండెం రాయుడి కల్యాణం

ప్రజాశక్తి చిన్నమండెం

మండలంలోని జల్లావాండ్ల పల్లె మాండవ్య నదీ తీరాన వెలసిన లక్ష్మీనరసింహ స్వామి అమ్మవార్లకు బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా లక్ష్మీ సహిత నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ తంతును చూసిన భక్తులు తనువు పులకించి నమో నారాయణ అంటూ ఆనంద పరవశంతో నారాయణ నామాలు జపిస్తూ భక్తిపారవశంతో మునిగితేలారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'మోడల్ ఇంపిసెట్'కు విశేష స్పందన

ప్రజాశక్తి-కురబలకోట

మిట్స్ కళాశాలలో మోడల్ ఈఏపిసెట్ -2023 ను ఇంటర్ ఎంపిసి విద్యార్థులకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ పరీక్షను ఆన్‌లైన్ ద్వార రెండు సెషన్స్ లో జరిపామని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగినట్లు ఆయన అన్నారు. ఈ పరీక్షకు 1400 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, 1260 మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన అన్నారు. టాప్ 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతిని అందజేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే ఎపిఇఎపిసెట్ కు విద్యార్థులకు అనుభవం కోసం ప్రతి ఏటా ఈ పరీక్షలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు

I A No 491/2022

O.S NO:101/2022

అంజిమేటి రామలక్షుమ్మ ..... పిటీషనర్/వాది

వర్సస్

R3 ఆవుల చిరంజీవి తండ్రి నరసింహులు , తిమ్మారెడ్డిపల్లి గ్రామం, కొమ్మనవారి పల్లి పోస్ట్, పుల్లంపేట మండలం,
R5 ఉప్పలపాటి లక్ష్మికాంత్ శర్మ తండ్రి సీతారామయ్య
R 6 ఉప్పలపాటి జానకీరామయ్య తండ్రి డి.లక్ష్మికాంత్ శర్మ
R5&R 6 నివాసం జి యన్ నగర్, తిమ్మారెడ్డి పల్లి గ్రామం, కొమ్మనవారిపల్లి పోస్ట్, పుల్లంపేట మండలం,
రెస్పాండెంట్స్/ప్రతివాదులు.....3,5 &6

నోటీసు

పిటిషనర్, రెస్పాండెంట్స్ ఐన మీపై టెంపరరీ ఇంజక్షన్ కోరుతూ పై కోర్టు నందు పై పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు **09-05-2023** వ తేదీన వాయిదా ఉన్నది కనుక పై తేదీన ఉద యం10:30 గంటలకు పై కోర్టు నందు మీరు నేరుగా గాని, మీ వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. సురేష్ కుమార్,
పిటిషనర్ పరం అడ్వకేట్,
రాజంపేట.

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు

O.S NO:101/2022

అంజిమేటి రామలక్షుమ్మ ..... వాది

వర్సస్

D3 ఆవుల చిరంజీవి తండ్రి నరసింహులు , తిమారెడ్డిపల్లి గ్రామం, కొమ్మనవారి పల్లి పోస్ట్, పుల్లంపేట మండలం,
D5 ఉప్పలపాటి లక్ష్మికాంత్ శర్మ, తండ్రి సీతా రామయ్య
D6 ఉప్పలపాటి జానకీరామయ్య తండ్రి లక్ష్మి కాంత్‌శర్మ,
D5 & D 6 నివాసం జి యన్ నగర్, తిమ్మారెడ్డి పల్లి గ్రామం, కొమ్మనవారిపల్లి పోస్ట్, పుల్లంపేట మండలం,
ప్రతివాదులు.....3,5 & 6

దావా సమను

పై కనిన వాది, ప్రతివాదులు ఐన మీపై పర్మినెంట్ ఇంజక్షన్ కోరుతూ పై కోర్టు నందు పై దావా దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు **09-05-2023** వ తేదీన వాయిదా ఉన్నది కనుక పై తేదీన ఉద యం10:30 గంటలకు పై కోర్టు నందు మీరు నేరుగా గాని, మీ వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. సురేష్ కుమార్,
వాదిపరం అడ్వకేట్. రాజంపేట

'పది' ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

పది ఫలితాల్లో 77 శాతం ఉత్తీర్ణత

పజాశక్తి-పెద్దమండ్యం



మండలంలో శని వారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కలిచెర్ల హైస్కూల్ తెలుగు విద్యార్థి యసశ్రీ 561 మార్కులు, రెండవ స్థానంలో వెలిగల్లు హైస్కూలు విద్యార్థి పావని 560 మార్కులు, మూడవ స్థానంలో వెలిగల్లు హైస్కూలు విద్యార్థి తోసిత 559 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. మండలంలోని మోడల్ స్కూల్ 81.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. సంపూర్ణ నాయుడు 558, లిఖిత 555, రెడ్డి మనోజ్ 553 , వెలిగల్లు హైస్కూల్ పవిత్ర 557, పెద్దమండ్యం 69.61 శాతం సోజియా 532, ఆసియా 500, శ్రీనివాసులు 486, సిద్దవరం కస్తూరి పాఠశాల భవ్యశ్రీ504, పల్లవి 493, నిహారిక 493, ఎల్లంవారిపల్లి హైస్కూలు 84.61 శాతం వెంకట కార్తిక్ 525, నాగమణి519 , దీపక్ 502, కలిచెర్ల తెలుగు హైస్కూలు రోషిణి553, మహ్మద్ రూమ528, కలిచెర్ల ఉర్దు హైస్కూలు 94.28 శాతం, ఆఫీయా 592, సుమియా489,ఫారహన 489, మార్కులు సాధించినట్లు ఎంఇఒ మనోహర్ తెలిపారు.

ప్రథమ స్థానంలో నిలిచిన 'ఆదర్శ' విద్యార్థులు

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని కె.సుస్మిత 554 మార్కులతో మండలంలో మొదటిస్థానంలో నిలిచింది. చెంబకూరు పాఠశాల విద్యార్థిని తేజోవతి 548 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. రామసముద్రం పాఠశాల విద్యార్థిని మోహరునిషా 507 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. మట్లవారిపల్లి పాఠశాల విద్యార్థిని డి.పూజిత 522 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. కెసిపల్లి పాఠశాల విద్యార్థిని జమున 547 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. అరికెల పాఠశాల విద్యార్థిని సి.పవిత్ర 541 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని జి.రేఖ 519 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిందని మండల విద్యాశాఖ అధికారిని హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువు తున్న విద్యార్థులు ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందించడంతో కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేస్తున్నారని ప్రజలు ఇది గమనించి కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యబోధన నడుస్తున్నాయని ప్రజలు ఇది గమనించాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిదర్శమని ఆమె తెలిపారు.

ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి టాప్..

ప్రజాశక్తి-కురబలకోట

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి ఎ.మల్లికార్జున 590 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం సాధించినట్లు ఎంఇఒ ద్వారక నాథ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ యోజన గాంధీ అన్నారు. మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు హను మంతు, లోకేశ్వరి ఆనందం వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పది పరీక్షల్లో మొత్తం 419 మంది విద్యార్థులు రాయగా 248 మంది 59 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన అన్నారు. మోడల్ స్కూల్‌లో చదువుతున్న బి.తేజస్ 577 మార్కులతో మండలంలో రెండవ స్థానం సాధించారని అన్నారు. అంగల్లు జడ్‌పి హైస్కూల్‌లో చదువుతున్న రెడ్డి జస్వంత్ 573 మార్కులు సాధించినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యా ర్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు సహాయ సహకారాలు అందించడంతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేస్తున్నారని ప్రజలు ఇది గమనించి కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాల లో విద్య బోధన నడుస్తున్నాయని అన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను జడ్‌పిటిసి బైసాని, జ్యోతి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి దస్తగిరి, ఎంపిడిఒ దిలీప్ కుమార్, తహశీల్దార్ భీమేశ్వర్ రావు అభినందించారు.





'ప్రత్యూష' ఉత్తీర్ణతలో మండలంలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని స్థానిక శ్రీ ప్రత్యూషహైస్కూల్ 2023, పదవ తరగతి ఫలితాలలో 38 మందికి గాను 35 మంది విద్యార్థులు పాసై అత్యధిక 92.1శాతం పాస్ పర్సంటేజ్‌తో మండలంలోనే ప్రథమ స్థానం సాధించి విజయకేతనం ఎగురవేసిందని చెప్పడానికి గర్వంగా ఉందని కరస్పాండెంట్ కాసుల భానుప్రసాద్, ప్రిన్సిపల్ ఎపి చందనబాబు తెలియచేశారు. కే. యామిని 566 మార్కులతో మొదటి స్థానంలోనూ, ఎ.రేఖ, ఎన్ .పావన 564 మార్కులతో రెండవ స్థానంలోనూ మరియు ఎస్. సమీహ 557 మార్కులతో మూడవ స్థానంలోనూ నిలిచారు. 550 మార్కులు పైన 6 గురు విద్యార్థులు 500 మార్కులు పైన 6 మంది విద్యార్థులు సాధించారు. అలాగే మొత్తం 26 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందంనకు, విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మండల పరిధిలోని అనంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. మునిరాం దీపక్ 515 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, టి.జాహ్నవి 485 మార్కులతో రెండవ స్థానంలో, పి.యశ్వంత్ 481 మార్కులతో మూడో స్థానంలో నిలిచాలని ప్రధానోపాధ్యాయురాలు జయ లక్ష్మమ్మ తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పరీక్షకి 47 మంది విద్యార్థులు హాజరవుగా 27 మంది పాసయ్యారని 20 మంది తప్పారని అన్నారు. పాఠశాలకు 57 శాతం ఉత్తీర్ణత వచ్చిందని తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించిన 'తపస్య'

ప్రజాశక్తి-కలికిరి

పది పరీక్ష ఫలితాలలో స్థానిక తపస్య ఇంగ్లీష్ మీడి యం స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో మొదటి స్థానం సాధించింది. తపస్య స్కూల్లో తొమ్మిది మంది పదవ తరగతి పరీక్షలు రాయగా తొమ్మిది మంది ఉత్తమ ఫలితాలు తో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా 549 మార్కులు తో పాటు 520 పైన ముగ్గురు, 450కు పైన ఇద్దరు విద్యార్థులు మిగిలిన విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా తపస్య స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, శివ ప్రసాద్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులను అభినందించి వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించి వారి నుండి మెరుగైన ఫలితాలు రాబట్ట డానికి పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.


విద్యార్థులకు తీపి తినిపిస్తున్న కరస్పాండెంట్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాటవారిపల్లి, కోన, ఆదర్శ పాఠశాలలో పరీ క్షలు నిర్వహించగా వారిలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల నందు 30 మంది పరీక్షలు రాయగా వారిలో 25 మంది ఉత్తీర్ణులై 83 శాతం సాధించి నట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. ఆదర్శ పాఠశాల నందు 90 మంది పరీక్షలు హాజరు కాక 74 మంది ఉత్తీర్ణులై 82.2శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు ప్రిన్సిపల్ మలంగ్ షావలి తెలిపారు. పాఠశాలలో 500 కు పైగా మార్కులు 14 మంది సాధించగా, మొదటి శ్రేణిలో 54 మంది, ద్వితీయ శ్రేణిలో 17 మంది, తృతీయ శ్రేణిలో ముగ్గురు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మిథున్‌కుమార్‌రెడ్డి, సమరీన్ 566 మార్కులు సాధించగా, ఆయిషాభాను 565 మార్కులు సాధించినట్లు తెలిపారు.



పది ఫలితాల్లో శ్రీభువన విజయం



పీలేరు : పది ఫలితాల్లో పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ విద్యాసంస్థ కీర్తి, ప్రతిష్టలను పెంచారని కరస్పాండెంట్ ఉమా రమా దేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ శనివారం విడుదల చేసిన పది ఫలితాల్లో పసల మాన్విత రెడ్డి - 589, సిరిగల, మునికేతన573, లాలారామ్‌రీతు 570, మార్కులు సాధించి టాపర్లుగా పిలిచారన్నారు. 18 మంది విద్యార్థులు 500కు పైచిలుకు మార్కులు సాధించారని అన్నారు. 400కు పైగా మార్కులు సాధించిన వారు 16 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజయ దుందుభి


ప్రజాశక్తి-పీలేరు

పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ తమ సత్తా చాటుకున్నారు. పీలేరు మండలంలో మొత్తం 19 జిల్లా పరిషత్, ప్రభుత్వ, గురుకుల పాఠశాల లున్నాయి. వాటిల్లో ఈ ఏడాది 926 మంది విద్యార్థులు 10వ తరగతి చదివారు. వారిలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 911 మంది హాజరయ్యారు. హాజరైన వారిలో 623 మంది విద్యార్థులు పాసై 68.38 ఉత్తీర్ణతాశాతాన్ని సాధించారు. కోటపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కె. వర్షిత 588 మార్కులు, జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థి పి. ఉదయ్ వెంకటేష్ 583 మార్కులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్. హాజీర 582 మార్కులు సాధించి ప్రభుత్వ బడుల్లో టాపర్లుగా నిలిచారు. అలాగే మండలంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల జాబితాలో శివరామపురం, యనమల వారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్నాయి.

విజయభారతి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ సేతు


ఉన్నతిరెడ్డి

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక సొసైటీ కాలనీలోని విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ స్టేట్ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని పొత్తు ఉన్నతిరెడ్డి 595 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి స్టేట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. పెద్దపాళ్యం దీప్య సాయి 593 మార్కులు, తాటి కాయల భువన శ్రీ 591 మార్కులు, పలగిరి రోష్ని సుహైల 590, చిలేకం పల్లి సహర్ష రెడ్డి 583, కరమల సాయి భాను తేజస్విని 578, పుత్త హర్షిణి రెడ్డి 578, గాలి కావ్య 576, సుంకర సాయి రాకేష్ 574, రుద్రయ్య గారి తేజశ్వని 572, యనుగంటి సాయి రెడ్డి టీనా చౌదరి 572 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. 590 మార్కులకు పైగా 4 గురు, 500 మార్కుల కి పైగా 76 మంది విద్యార్థులు సాదించడం గర్వం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా తమ పాఠశాల ఖ్యాతిని, పేరును, ఇనుమడింప జేస్తున్న విద్యార్థులను, నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల కు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి అభినందనలు తెల్పడం తో పాటు సిబ్బంది తో కలసి పాఠశాల ముందు బాణా సంచ కాల్చి సంబరాలు చేసుకొన్నారు. మంచి ప్రతిభ తో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును అందుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

మెరిసిన సాయి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

రాష్ట్ర వ్యాప్తంగా విడు దలైన పదవ తరగతి పలితాల్లో మదన పల్లె పట్టణం నీరుగట్టు వారిపల్లెలో గల సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో భాగంగా 500 మార్కులకు పైగా 11 మంది విద్యార్థులు సాదించగా, 400 మార్కులు కు పైన 22 మంది విద్యార్థులు సాధించడం జరిగిందని హై స్కూల్ కరస్పాం డెంట్ మోడెం శ్రీనివాసరావు స్పష్టంచేశారు. గత 20 సంవత్స రాల నుంచి సామాన్య, పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తు ఉత్తమ పలితాలను సాధిస్తూ వస్తోంది. ఈ క్రమంలో 2022 - 23 విద్యా సంవత్సరంలో విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కె. నవ్య శ్రీ 579 మార్కులతో స్థానిక నీరుగట్టు వారి పల్లె లోనే అగ్ర స్థానంలో నిలిచింది. అలాగే ఉమా మహేష్ 568 మార్కులు, బి. హేమంత్ 563, టి. జస్వంత్ 556, కరిష్మా 540, వై. పవన్ 533, హిమ చందన 527, రవి 524, ఓం ప్రకాష్ 515, జయ వర్ధన్ 512, ప్రియాంక 506 మార్కులను సాధించారని వివరించారు. ఈ ఫలితాలపై మోడెం శ్రీనివాస రావు స్పందిస్తూ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌ను ఉత్తమ స్థానంలో నిలిపిన విద్యార్థులకు, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించ డానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పాఠశాల పురోగతికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న విద్యార్థుల తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాష్యం విద్యార్థుల విజయకేతనం


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

మదనపల్లె అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పలితాల్లో స్థానిక రెడ్డీస్ కాలనీ లోని భాష్యం స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని మంజునాథ్ కుమార్తె ఆర్.తరుణ సాయి 593 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా 580 మార్కులు పైగా 8 మంది విద్యార్థులు, 550 మార్కులు పైగా సాధించిన వారు 25 విద్యార్థులు, సాధించినట్లు తెలిపారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తీ ర్ణులైన విద్యార్థులను జడ్ఇఒ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్, ఉపా ధ్యాయులు అభినందించారు.


గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎఇ అమర్నాథ్

ఇంటి నిర్మాణాలు పూర్తిచేయండి

నిమ్మనపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న పక్కా గృహ నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఎఇ అమర్నాథ్ తెలిపారు. మండలంలో 2142 మంది లబ్ధిదారులకు జగనన్న పక్కా గృహాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇప్పటివరకు 1288 మంది లబ్ధిదారులు పక్కా గృహ నిర్మాణాలను పూర్తి చేశారని తెలిపారు. ప్రస్తుతం గుణాతం, గోడలు వంటి వివిధ దశల్లో 781ఇళ్లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, మోల్డింగ్ దశలో మరో 73 ఇల్లు ఉన్నట్లు తెలిపారు. మండలంలో జగనన్న పక్కా గృహాలకు ఇప్పటివరకు రూ.26.22 కోట్ల నిధులను ప్రభుత్వం లబ్ధిదారులకు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు నిత్యం లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

మోడల్ స్కూల్లో 6వ తరగతికి ప్రవేశాలు

నిమ్మనపల్లి : మండల పరిధి రెడ్డివారిపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె.ఎస్.ఎన్ మూర్తి తెలిపారు. ప్రవేశ పరీక్ష రాయడానికి ఒసి, బిసి విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 చెల్లించి మే 9వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూన్ 11వ తేదీన రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్ నందు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీట్లను కేటాయించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న బత్యాల చెంగల్రాయుడు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం బిసిఆర్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఆర్.వెంకటేష్, బాలకృష్ణ, కె.హరి, లోహిత్, శ్రీకాంత్, దాము, రమణ, పాలేటి, సాయి, గౌరి, బాబు, డిజె, అనిల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పాల్గొని 44 టీములతో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు చాలామంది ఉన్నారన్నారు .క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఉత్తేజం, ఉత్సాహం, పెంపొందిస్తుందని అన్నారు. ఈ టోర్నమెంట్లో గెలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ రూ.3000 టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిడిపి బత్యాల చెంగల్ రాయుడు చేతుల మీదుగా గెలిచిన వారికి అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి వెంకటరమణ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రాయ వెంకటేశ్వర్లు నాయుడు, మాజి సర్పంచ్ కొల్లిరవి నాయుడు, బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, విఆర్‌డిఎస్ సురేందర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో దర్శన టికెట్లు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవస్థానంలో అమ్మవారి దర్శనం కోసం సోమవారం నుంచి దేవాదాయశాఖ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని కార్య నిర్వాహణాధికారి రవీంద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి సేవలో భాగంగా చిన్నతీర్థం,పెద్ద తీర్థం, ప్రత్యేక దర్శనం, అభిషేకం, అర్చనల కోసం ఆన్‌లైన్ టికెట్లు జారీ చేయబడతాయని అన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ అనుమతి పొందిన ఆన్‌లైన్ టికెట్లు మాత్రమే అమ్మవారి దర్శనం కోసం జారీ చేస్తామని చెప్పారు. ఆలయాన్ని సందర్శించే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్వాడీ పోస్టుకు దరఖాస్తు

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని చింపరపల్లి గ్రామంలో కఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని పుంగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. చింపరపల్లి అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు దారులు కులం, నివాసం, పుట్టిన తేదీ, పదవతరగతి మార్కుల పత్రం, ఆధార్ పొందుపరచాలని తెలిపారు. వివాహమై స్థానికంగా ఉండాలన్నారు. ఈ నెల 11వ తేదీ లోపు పుంగనూరు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-రామాపురం

కర్నూలు-చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం టోల్గేట్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ అదుపుతప్పి కె.రాజశేఖర్ అనే వ్యక్తికి తీవ్రగాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులకు వివరాల మేరకు..మండలం నడింపల్లి చెందిన కె.రాజశేఖర్ కడప నుంచి స్కూటర్లో ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో రామాపురం మండలం టోల్గేట్ సమీపానికి రాగానే బైక్ అదుపు తప్పి జాతీయ రహదారిపై పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి హైవే పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తమై 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

బి.కొత్తకోటలో వ్యక్తికి గాయాలు ..

బి.కొత్తకోట : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్.ఐ రామ్మోహన్ కథనం మేరకు వివరాలు.వెంకటరమణ అనే వ్యక్తి తన ట్రాక్టరులో ఇంటికి ఉపయోగించే కమ్మీతో బి.కొత్తకోట నుండి మదనపల్లి వైపు వెళ్తూ నాయనబావి వద్ద ప్రక్కకు నిలిపి సెల్ ఫోన్ మాట్లాడుతున్నాడు. ఇంతియాజ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో వెళ్తూ అదే ట్రాక్టర్ ముందు నిలిపి సెల్ ఫోన్ మాట్లాడుతున్నాడు.అదే సమయంలో తిరుపతి వైపు వెళుతున్న వెలుగు పాలలారీ వెంకటరమణ ట్రాక్టరును వెనుకవైపు నుండి వేగంగా ఢీకొంది.ఈ ప్రమాదంలో వెంకటరమణ కాలుకి తీవ్ర గాయం కాగా, ఇంతియాజ్ ద్విచక్ర వాహనం పూర్తిగా ధ్వంసమైంది.పాల ట్యాంకర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించామని ఎస్.ఐ.వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.